
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
శనివారం 18 మే 2024



భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 35.0
కనిష్ఠం : 25.0



కాయ్ రాజా కాయ్

జిల్లాలో జోరుగా పందేలు

- భీమవరం కేంద్రంగా బెట్టింగులు
- వైసీపీకి ఒక్క సీటు రాదంటూ జోరు
- భీమవరం సీటుపై ఒకటికి మూడు రెట్లు
- కూటమి అభ్యర్థిపై మొగ్గు
- పనిలో పనిగా సొమ్ములు కాజేసేందుకు దళారులు సిద్ధం

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

పందేలకు భీమవరం పెట్టింది పేరు. క్రికెట్‌ను వదలరు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపైనా సై అంటారు. భీమవరం కేంద్రంగా ఇప్పుడు రాష్ట్ర వ్యాప్త పందేలు సాగుతున్నాయి. కుప్పంలో చంద్రబాబు మెజారిటీపైనా, పిఠాపురంలో పవన్ కల్యాణ్ మెజారిటీపైనా పందేలు నిర్వహిస్తున్నారు. గతంలో చంద్రబాబుకు వచ్చిన మెజారిటీ కంటే ఈసారి ఎక్కువ వస్తుందని కూటమి తరపున బెట్టింగ్‌లు వస్తున్నాయి. పిఠాపురంలో



మెజారిటీపై పందేలు సాగుతున్నాయి. ఇక జిల్లా విషయంలో అయితే పందెం రాయుళ్ల మంచి జోష్ మీద ఉన్నారు. ఎన్నికలు ముగిసిన రెండు రోజుల వరకు అంతా మౌనంగా ఉన్నారు. ఇప్పుడు అంతా బయటకు వస్తున్నారు. భీమవరం సీటుపై ఆసక్తి కర పందేలు సాగుతున్నాయి. ఓ వ్యాపారి రూ.10లక్షలు కాశారు. వైసీపీ నెగ్గితే రూ.30 లక్షలు ఇవ్వాల్సి ఉంటుంది, అదేకూటమి అభ్యర్థి విజయం సాధిస్తే రూ. 10 లక్షలు మాత్రమే వస్తుంది. ఇలా కూటమివైపు ఒకటికి మూడు రెట్లు సాగుతున్నాయి. భీమవరం నియోజకవర్గంలో కూటమికి 20 వేలు మెజారిటీ వస్తుందన్న పందేలు జోరుగా నిర్వహిస్తున్నారు. భీమవరం కేంద్రంగా రాష్ట్ర వ్యాప్త పందేలు కాస్తున్నారు. రాష్ట్రంలో కూటమివైపు పందెం రాయుళ్ల మొగ్గ చూపుతున్నారు. ఒకటికి రెండు రెట్లు ఇస్తామంటూ కూటమి తరపున కాసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా దొరకడం లేదు. నరసాపురం పార్లమెంట్ పరిధిలో ఒక్కసీటు వైసీపీకి రాదంటూ ఒకవర్గం కాలు దువ్వుతోంది. ఒక్క సీటు వైసీపీకి వచ్చినా బెట్టింగ్ పోతుంది. ఈ తరహా పందేలు జోరుగా నిర్వహిస్తున్నారు. పూర్వ పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక్క సీటు మాత్రమే కూటమి కోల్పోతుందంటూ బెట్టింగ్‌లు కాలు దువ్వుతున్నారు. ఈ విషయంలో కూటమి తరఫునే పందేలు అధికంగా ఉంటున్నాయి. పాలకొల్లులో నిమ్మల రామానాయుడు మెజారిటీపైనే పందెం రాయుళ్ల మొగ్గ చూపుతున్నారు. ఒక వర్గం 30 వేలు వస్తుందని బెట్టింగ్ కాసింది. ఉండిలో తెలుగుదేశం అభ్యర్థి రఘురామకృష్ణరాజు 10వేలకు పైగా మెజారిటీ సాధిస్తారంటూ పందెం రాయుళ్ల బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలో భీమవరం, పాలకొల్లు, ఉండిపై ఎక్కువగా పందేలు సాగుతున్నాయి. ఇతర నియోజకవర్గాలపై పెద్దగా స్పందన లేదు. కూటమి వైపు బెట్టింగ్ కాద్దామంటే వైసీపీ తరపున ఇప్పుడు ఎవ్వరూ ముందుకు రావడం లేదు.



వైసీపీ శ్రేణుల సైలెంట్

జిల్లాలో వైసీపీ నాయకులు సైలెంట్ అయిపోయారు. జిల్లా పార్టీలో కీలకనేత గత ఎన్నికల్లో ఏకంగా ఐదు కోట్ల రూపాయల మేర పందేలు కాశారు. కోసు పందేలు నిర్వహించారు. అన్నింటిలోనూ తనదే పైచేయి అయింది. ఆనేత ఇప్పుడు మౌనం వహించారు. తను పోటీచేసే సీటుపైనా పందేలు కాయడం లేదు. తాడేపల్లిగూడెం సీటుపై ముందునుంచే వెనుకడుగు వేస్తున్నారు. పందేలు అంటే పీక కోసుకునే వైసీపీ శ్రేణులు కూడా ఈసారి వెనక్కి తగ్గారు. వారంతా తాడేపల్లిగూడెం సీటు కోల్పోతున్నామంటూ అంగీకరిస్తున్నారు. రాష్ట్రంలో మాత్రం తమ పార్టీ పగ్గాలు చేపడుతుందంటూ చెప్పుకొంటున్నారు. కానీ పందేలు కాయమంటూ స్పష్టం చేస్తున్నారు. ఇలా జిల్లాలో వైసీపీ శ్రేణులు ఈసారి పందేలకు దూరంగా ఉంటున్నాయి. బయట వ్యక్తులే పందేలపై మొగ్గు చూపుతున్నారు. మరోవైపు వైసీపీ శ్రేణులు కూడా కొన్నిచోట్ల కూటమి నెగ్గుతుందంటూ పందేలు కాయడం విశేషం. జగన్ ప్రభుత్వం అంటే పందేలకు వైసీపీ శ్రేణులు వెనుకడుగు వేస్తున్నాయి. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత వైసీపీకి 80 సీట్లు వస్తాయని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పందేలు నిర్వహించారు. ఎన్నికలు జరిగిన తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతుందని, వైసీపీ ఓడిపోతుందంటూ ఒకటికి రెండు రెట్లు ఇద్దామన్నా పందేలు కాసేవారు దొరకడం లేదు. మొత్తంపైన గత ఎన్నికలకంటే ఈసారి పందేలు కాస్త తక్కువగా ఉంటున్నాయి.



భీమవరం వ్యూ

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటూ విజయవాడలో రూ.1.50 కోట్లు పందేనికి దళారులు కాలుదువ్వారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని కొందరు నాయకులు సై అన్నారు. సొమ్ములు సిద్ధం చేసి విజయవాడ తీసుకువెళ్లారు. అక్కడకు వెళ్లాక వారికి దిమ్మతిరిగింది. కొంతమంది దళారులే వైసీపీ తరపున పందేలు కాస్తున్నట్టు నటించారు. సొమ్ములు ఇస్తే నొక్కేయాలని చూశారు. విషయం అర్థమైన తెలుగుదేశం నాయకులు సొమ్ములు తీసుకుని తిరిగి వచ్చేశారు. వైసీపీ తరపున పందేలు కాస్తే సునాయాసంగా వస్తాయంటూ ఇప్పుడు పందెంరాయుళ్లు కొత్త ఎత్తులు వేస్తున్నారు. సొమ్ములు దొరికితే కాజేయాలని ప్రయత్నిస్తున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం

- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
- మొదటి క్వార్టర్ సొమ్ములు విడుదల
- ఇదే నెలలో రెండో క్వార్టర్ ఇస్తామంటూ హామీ
- ఏం చేస్తుందోనంటూ విద్యార్థుల ఆందోళన



(భీమవరం-ఆంధ్రజ్యోతి)

విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నస పెడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ములకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి మార్చి నెలలో బటన్ నొక్కారు. కానీ విడుదల చేయలేదు. నిధులు కొరత వెంటాడింది. ఖజానా ఖాళీ అయ్యింది. చివరకు ప్రభుత్వం అప్పులు చేసినప్పటికీ ఆ సొమ్ములు కూడా అట్టిపెట్టుకుంది. ఎన్నికల ముందు ఇవ్వాలని యోచించింది. ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలన్న తలచింది. రాష్ట్ర ఎన్నికల సంఘం దీనికి అడ్డుకట్ట వేసింది. ఎన్నికల మూడు రోజుల ముందునుంచి సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేయకూడదని షరతు విధించింది. దీంతో ప్రభుత్వ వ్యూహం ఫలించలేదు. తాజాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ములను విద్యార్థుల ఖాతాలో జమ చేస్తోంది. వాస్తవానికి ఫిబ్రవరిలోనే విద్యార్థులకు ఫీజులు జమ చేయాలి. ఒక నెల జాప్యం చేసింది. అదికూడా జగన్‌మోహన్‌రెడ్డి బటన్ మాత్రమే నొక్కారు. ఇప్పటివరకు సొమ్ములు ఇవ్వలేదు. జిల్లాలో 72వేల మంది విద్యార్థులకు రూ. 25 కోట్లు చెల్లించాలి. తాజాగా ప్రభుత్వం చెల్లిస్తున్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ 2023-24 విద్యా సంవత్సరం మొదటి విడత సొమ్ములు, విద్యా సంవత్సరం పూర్తి కావస్తోంది. మరో మూడు క్వార్టర్‌లు చెల్లించాలి. మే నెలలో రెండో క్వార్టర్ చెలిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. మార్చిలో బటన్ నొక్కితే ఇప్పుడు సొమ్ములు జమ చేస్తోంది. ఇక మే నెలలో ఎంతవరకు సొమ్ములు విడుదల చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

కళాశాలలు సర్టిఫికెట్‌లు ఇస్తేనే విద్యార్థులు ఉద్యోగాల్లో చేరేందుకు, ఉన్నత చదువులకు వెళ్లడానికి వీలుంటుంది. గత ఏడాది మాత్రమే చివరి సంవత్సరం విద్యార్థులకు మొత్తం సొమ్ములను జమ చేసింది. ఈ ఏడాది ఏం చేస్తుందోనంటూ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

అన్నీ తిప్పలే

వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థుల తిప్పలు అన్నీ ఇన్నీ కావు. తల్లుల ఖాతాలో ఫీజులు జమ చేయడంతో పరీక్షలు ముందు విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. హాల్ టిక్కెట్‌లు ఇవ్వడానికి యాజమాన్యాలు ఇబ్బంది పెట్టేవి. ఫీజులు చెల్లిస్తేనే హాల్ టిక్కెట్‌లు ఇచ్చేవారు. ప్రతీ సెమిస్టర్ పరీక్ష ముందు ఇదే తంతు. తీరా బ్యాంకుల్లో జమ అయ్యాక ఆ సొమ్ములను తీసుకుని కళాశాలలకు చెల్లించేవారు. వారం రోజుల్లో చెల్లించకపోతే మరో విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించేది లేదంటూ ప్రభుత్వం విద్యార్థులకు హెచ్చరికలు జారీచేసింది. బటన్ నొక్కిన తర్వాత ప్రభుత్వమే నెలల తరబడి ఫీజు విడుదల చేసేది కాదు. కళాశాలలు విద్యార్థుల మెడపై కత్తిపెట్టి వసూలు చేసేవి. ఇలా విద్యార్థులంతా ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికీ అవే సమస్యలు వెంటాడుతున్నాయి. కరోనా పేరుతో ప్రభుత్వం ఒక క్వార్టర్ సొమ్మును విడుదల చేయలేదు. విద్యార్థులే ఆ సొమ్మంతా భరించారు. విద్యార్థులపై రూ. 25 కోట్ల భారం పడింది.

డిగ్రీ పూర్తయిన విద్యార్థుల్లో అయోమయం

ఇంజనీరింగ్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు నాలుగు క్వార్టర్‌ల ఫీజును ప్రభుత్వం చెల్లించాలి. ఇప్పుడు ఒక క్వార్టర్ మాత్రమే విడుదల చేస్తున్నారు. మరో మూడు క్వార్టర్‌లు చెల్లిస్తేనే డిగ్రీ పూర్తి చేసిన ఇంజనీరింగ్, బీఎస్సీ, బీకాం, బీబీఎం, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ప్రయోజనం ఉంటుంది. కళాశాలలు సర్టిఫికెట్‌లు ఇస్తాయి. లేదంటే విద్యార్థులే సొంత సొమ్ములు చెల్లించుకోవాలి. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మే నెలలోనే మొత్తం ఫీజును విడుదల చేస్తామంటూ ప్రభుత్వం ఆశ పెట్టింది. కానీ నిధులు కొరత వెంటాడుతోంది. అదే ఇప్పుడు విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది.

పీజీ బకాయిలు లేనట్టేనా ?

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళాశాలలు ఇబ్బందులు పడ్డాయి. పీజీ బకా యిలు చెల్లించలేదు. జిల్లాలో దాదాపు రూ.25 కోట్లు చెల్లించాల్సి ఉంది. అందులో 70 శాతం చెల్లిస్తామంటూ ప్రభుత్వం అంగీకరించింది. కాలేజీల నుంచి సంతకాలు తీసుకుంది, యాజమా న్యాలు అంగీకరించాయి. ఏడాదిన్నర గడిచిపోయింది. ఇప్పటికీ ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదు. పీజీ కోర్సులకు ఫీజు రీ యింబర్స్ మెంట్ అమలు చేయలేదు. విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసిం ది.. బకాయిలు చెల్లించకుండా మాట తప్పింది, మే నెలలో అయి నా బకాయిలు విడుదల చేస్తుందని యాజమా న్యాలు ఆత్రుతగా ఉన్నాయి.



ఈవీఎంల వద్ద భద్రతా సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు ప్రవేశం లేదు : కలెక్టర్

భీమవరం టౌన్, మే 17 : ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్దకు అనుమతి లేని ఏ ఒక్కరికి ప్రవేశం లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం విష్ణు కాలేజీలో భద్రపరిచిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను ఆకస్మికంగా తనిఖీ చేసి, భద్రతా అధికారులతో సమీక్షించారు. భద్రతా అధికారులతో మాట్లాడుతూ 'ఐడీ కార్డులు కలిగిన వ్యక్తులకు పూర్తిగా తనిఖీ చేసిన మీదటే నిర్దేశించిన ప్రాంతం వరకు మాత్రమే అనుమతించాలి. ఏ ఒక్కరికి సెల్ ఫోన్ తీసుకువెళ్లడానికి అనుమతి లేదు' అని చెప్పారు. నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ బాక్సులను పటిష్ఠ భద్రత మధ్య విష్ణు కాలేజీ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించామని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో వున్న పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ బాక్సులను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సీల్ ఓపెన్ చేసి పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్‌లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం మధ్యాహ్నం బ్యాలెట్ బాక్స్‌లను భీమవరం విష్ణు కాలేజ్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. తొలుత శుక్రవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్‌ను పోటీలో వున్న అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఓపెన్ చేసి అందరికీ బ్యాలెట్ బాక్సులను చూపించి తిరిగి సీల్ వేశారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌ను 13,347 మంది, హోం ఓటింగ్ 1,089 మంది మొత్తం 14,433 మంది వినియోగించుకున్నారన్నారు. డీఆర్వో జె.ఉదయభాస్కరరావు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎలక్షన్ డీటీ ఎం.సన్యాసిరావు, వైసీపీకి చెందిన మేడిది జాన్సన్, ఆర్‌వీ ప్రసాద్, టీడీపీకి చెందిన మరపట్ల శ్యాంబాబు, కాంగ్రెస్‌కు చెందిన తమలంపూడి వంశీ శ్రీనివాసరావు, నల్లిమిల్లి అబ్రహం, స్వతంత్ర అభ్యర్థులు కాకర రాజ్‌కుమార్, అద్దంకి దొరబాబు, తోలేటి రామదుర్గాప్రసాద్, మేడపా వెంకటవరహాలరెడ్డి తదితరులు ఉన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారి ఆరా



వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్‌హాల్ నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లపై ఆరా తీశారు. శుక్రవారం సాయంత్రం సాధారణ ఎన్నికలు -2024 భాగంగా కౌంటింగ్ కేంద్రా లలో ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంలు, వీవీప్యాట్‌లు భద్రత, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఐజీలు, డీఐజీలు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడి యోకాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల పాల్గొన్నారు.

రొయ్యలకు ఆక్సిజన్ కొరత

- వాతావరణంలో మార్పులు
- ఒకవైపు ఉక్కపోత.. మరోవైపు చినుకులు
- హడావుడిగా పట్టుబడులు
- అయినకాడికి అమ్మకాలు
- గిట్టుబాటు ధర రాక రైతుల ఆవేదన

మండవల్లి, మే 17: అసలే వేసవికాలం.. ఉక్కపోత.. ఆపై పడనా వద్దా.. అంటూ చినుకులు పడుతుండడంతో ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఆక్వా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎండ తీవ్రతతో చెరువుల్లో నీటిమట్టం తగ్గిపోయి ఆక్వా సాగు అయోమయం పరిస్థితికి చేరిన నేపథ్యంలో శుక్రవారం నెలకొన్న వాతావరణం మరింత భయ భ్రాంతులకు గురిచేసింది. ఇప్పటికే జగన్ ప్రభుత్వంలో సంక్షోభం ఎదుర్కొంటున్న ఆక్వా రైతులకు వాతావరణ మార్పులతో మూలిగే నక్కపై తాటికాయ పడినట్లయింది. వాతావరణంలో అకస్మాత్తుగా సంభవించిన మార్పులతో ఉక్కపోత తోడవడంతో చెరువులో ఆక్సిజన్ సమస్య తలెత్తి రైతులకు తలకి మించిన భారంగా మారింది. చెరువుల్లో ఆక్సిజన్ కోసం ఏర్పాటు చేసిన ఫ్యాన్ సీట్లు తిరుగుతున్నప్పటికి ఉక్కపోత ప్రభావంతో రొయ్యలు పైకి రావడంతో ఆక్సిజన్ మందులు వాడాల్సిన పరిస్థితి తలెత్తింది. కొందరు రైతులు మందుల ఖర్చులు భరించలేక అయిన కాడికి రొయ్యలను పట్టుబడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు మరోవైపు వైట్ కట్ వైరస్ వంటి వ్యాధుల నుంచి రొయ్యలను కాపాడుకుని సాగు చేస్తున్నా చివరకు గిట్టుబాటు ధర రాక పోవడంతో ఇబ్బంది పాలు అవుతున్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మార్కెట్ ధరలు తగ్గిపోవడంతో రైతులు కోలుకోని పరిస్థితి ఏర్పడింది. మార్చినెల మొదటి వారంలో తగ్గిన రొయ్యల ధర నేటికీ పెరగకపోవడంతో ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రొయ్యల ఎగుమతి దారులు సిండికేట్‌లా మారి ధరలను నియంత్రించడంతో ఆక్వా రైతులకు శాపంగా మారింది.



రొయ్యలు పట్టుబడి



రొయ్యల చెరువులో ఏరియేటర్స్

రెండు రోజులుగా వాతావరణంలో సంభవించిన మార్పులు ఇబ్బందికరంగా మారింది. విద్యుత్‌పై బిల్లులు ప్రభుత్వం సబ్సిడీ ప్రకటించకపోవడం మొక్కుబడిగా వ్యవహరించడంతో రైతులకు ఖర్చు భారం మరింత పెరిగింది. టీడీపీ హయాంలో ఆక్వా సాగుకు ఇచ్చిన సబ్సిడీ కూడా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయక పోవడం దురదృష్టకరమంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వచ్చే కొత్త ప్రభుత్వమైనా తమ సమస్యలు పరిష్కరిస్తుందన్న ఆశాభావంతో ఆక్వా రైతులు ఉన్నారు.



డీఎన్నార్ పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాల్ టికెట్‌లు పరిశీలిస్తున్న సిబ్బంది

కొనసాగుతున్న ఏపీఈఏపీ సెట్

- ముగిసిన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష
- నేటి నుంచి 23 వరకు ఇంజనీరింగ్

భీమవరం ఎడ్యుకేషన్/తాడేపల్లిగూడెం రూరల్, మే 17 : ఏపీ ఈఏపీ సెట్ 2024 పరీక్షలో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష రెండో రోజు శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని ఆరు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరిగాయి. భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 350 మందికి 316 విద్యార్థులు హాజరయ్యారు. డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 300 మందికి 274, విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్ష కేంద్రంలో 200 మందికి 182, నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 300 మందికి 284, తాడేపల్లిగూడెం వాసవీ ఇంజనీరింగ్ కాలేజీలో 441 మందికి 400, శశి ఇంజనీరింగ్ కాలేజీలో 263 మందికి 241 మంది హాజరయ్యారు. శనివారం నుంచి ఇంజనీరింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు ఈనెల 23 వరకు జగనున్నాయి.



పచ్చిమిర్చి @ 100

- కూరగాయల ధరలు పైపైకి
- ఏదైనా కిలో రూ.60 పైమాటే

తాడేపల్లిగూడెం రూరల్, మే 17 : కూరగాయల ధరలు ఆకాశాన్నంటున్నాయి. గత వారం వరకు నిలకడగా ఉన్న ధరలు ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నాయి. ఓ వైపు ఎండ తీవ్రత, మరోవైపు తుఫాన్ల ప్రభావంతో కూరగాయల సాగుపై తీవ్ర ప్రభావం పడడంతో వీటి ధరలు సామాన్యులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇదే అదనుగా వ్యాపారులు ధరలు పెంచి నిలువుదోపిడి చేస్తున్నారు. సామాన్యుడి వంట గదిలో కూరలు ఉడకకుండానే కుతకుతమంటున్నాయి. పచ్చి మిర్చి మంట పుట్టిస్తోంది. నిన్నటి వరకు తాడేపల్లిగూడెం మార్కెట్‌లో కిలో రూ.40 వుండగా ఇప్పుడు అది రూ.100కు ఎగబాకింది. బెండ కాయలు రూ.20 నుంచి 60కి పెరిగింది. బంగాళా దుంప రూ.25 నుంచి 50కి చేరుకుంది. దొండకాయలు రూ.20 నుంచి 60కి, బీరకాయలు రూ.40 నుంచి 80కి, వంకాయలు రూ.40 నుంచి 60కి, నల్లవంకాయలు రూ.40 నుంచి 60కి చేరుకుంది. బీట్ రూట్ రూ.40 నుంచి 60, కంద రూ.40 నుంచి 60కి, ఉల్లిపాయలు రూ.20 నుంచి 30కి ధరలు పెరిగాయి. వాటితోపాటు కాకరకాయ రూ.40, దోసకాయలు రూ.30, క్యారెట్ రూ.40, టమోటా రూ.30, క్యాప్సికం రూ.120, చిలకడదుంప రూ.60తో నిలకడగా ఉన్నాయి.

రైతులకు న్యాయం చేయాలి



- ఓఎన్‌జీసీ పైపులైన్ పనులు అడ్డగింత
- వైఎస్‌పాలెం, రుస్తుంబాద రైతుల ఆందోళన

7

నడి వేసవిలో కూల్ కూల్

- పలు ప్రాంతాల్లో వర్షాలు.. జల్లులు..

8



నరసాపురంలో కనువిందు చేసిన ఇంద్ర ధనుస్సు..



నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

నేడు వధూవరులుగా స్వామి అమ్మ వార్లు

7



ఆదివాసీ మహిళ, చిన్నారిని డోలీలో ఆసుపత్రికి తరలిస్తున్న గ్రామస్తులు

డోలీలో ఆసుపత్రికి

ఆదివాసీ గ్రామం నుంచి బాలింత, చిన్నారి తరలింపు

కుక్కునూరు, మే 17: ఆదివాసి గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. లచ్చిపేట గ్రామంలో పోసి అనే ఆదివాసి మహిళ పోసి కొన్ని రోజుల క్రితం బిడ్డకు జన్మనిచ్చింది. చిన్నారి బరువు తక్కువగా ఉండడంతో అనారోగ్యం బారిన పడింది. చిన్నారిని తల్లిని కుక్కునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడానికి మంచంతో కలిపి డోలిని ఏర్పాటు చేశారు. దాదాపు 3కిలోమీటర్ల దూరం డోలిలో వారిని గుండంబోరు గ్రామం వరకు తీసుకువచ్చారు. అక్కడి నుంచి 108 వాహనంలో కుక్కునూరు పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించినట్లు డాక్టర్ పూర్ణశ్రీనివాస్ తెలిపారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో ఒకరి మృతి



చైతన్యబాబు మృతదేహం

పెదపాడు, మే 17: మండలం లోని కొణికి గ్రామంలో చేపల చెరువు వద్ద పనిచేసే వ్యక్తి శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కొణికి గ్రామంలోని శివప్రసాద్ రాజు చేపల చెరువుపై పండు చైతన్యబాబు (28) పని చేస్తున్నాడు. సాయంత్రం ఆరు గంటల సమయంలో చెరువు మీదకు వెళ్లిన పండుబాబు విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. చైతన్యబాబు కొంతకాలంగా భార్యతో దూరంగా ఉంటున్నాడు. ఇటీవల అతడి భార్య మృతి చెందినట్లు తెలిసింది. విద్యుదాఘాతంతో మృతి చెందిన సమాచారం అందుకున్న పెదపాడు ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ఉండి, మే 17: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్ఐ లక్ష్మణ్ శుక్రవారం కేసు వివరాలు తెలిపారు. ఈ నెల 11న భవానిపేటలో ఒక వ్యక్తి అపస్మారకస్థితిలో పడిఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతడిని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 15న అతడు మృతిచెందినట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9440796648, 9154875653 నెంబర్లకు తెలియజేయాలని ఎస్ఐ లక్ష్మణ్ సూచించారు.

ఆస్తి ఇవ్వకుండా మోసగించారని అత్తింటివారిపై కేసు

ఏలూరు క్రైం, మే 17: తన భర్త వారసత్వంగా వచ్చే ఆస్తిని ఇవ్వకుండా మోసగించారంటూ అత్త, మామ, ఆడపడుచుపై కోర్టులో ఫిర్యాదు చేయగా కోర్టు ఆదేశాల మేరకు ఏలూరు త్రీ టౌన్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వట్లూరుకు చెందిన వీరమాచినేని శృతి భర్త మరణించారు. ఆమెకు ఒక కుమార్తె ఉన్నారు. భర్త తరపున రావాల్సిన ఆస్తిని ఇవ్వకుండా మామ కృష్ణమోహన్, అత్త రత్నకుమారి, ఆడపడుచు నిమ్మగడ్డ అన్నపూర్ణ వేధిస్తూ ఆమెను ఇంటి నుంచి గెంటివేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే ఆమె ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయకుండా తనను మోసం చేస్తున్నారంటూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో ఆ ముగ్గురిపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇనుప సామగ్రి దొంగకు ఆరు నెలల జైలు

ఏలూరు క్రైం, మే 17: బోర్‌వెల్‌కు సంబంధించిన ఇనుప సామగ్రిని అపహరించిన నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఆరు నెలలు జైలుశిక్ష విధిస్తూ ఏలూరు ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ కె.స్పందన శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఏలూరు రూరల్ మండలం కొత్తూరు ఇందిరమ్మ కాలనీ టిడ్కో ఇళ్ల వద్ద బోరు పనులకు సంబంధించిన సామాన్లను 2022 అక్టోబర్ 19న కొంత మంది అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. అప్పటి ఎస్ఐ ఎన్ లక్ష్మణబాబు కేసు నమోదు చేశారు. ఈ నేరానికి పాల్పడిన కొత్తూరు ఇందిరమ్మ కాలనీకి చెందిన పఠాన్ రోజాఖాన్ (25)ను అరెస్టు చేశారు. ఈ కేసు ఏలూరు ఎక్సైజ్‌కోర్టులో విచారణ సాగింది. నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఆరు నెలల సాధారణ జైలుశిక్ష విధిస్తూ జడ్జి స్పందన తీర్పు చెప్పారు.

కానిస్టేబుల్‌పై దాడి : కేసు నమోదు

నరసాపురం టౌన్, మే 17: పట్టణంలోని లూథరన్ చర్చి సమీపంలో గురువారం రాత్రి చికెన్ దుకాణం కట్టివేయాలని నైట్ బీట్ కానిస్టేబుల్ జి పాపారావు చెప్పడంతో అతడిపై దాడి చేశాడు. కానిస్టేబుల్ కంటికి గాయం కాగా ఆస్పత్రిలో చేర్పించారు. ఇదే సంఘటనలో కానిస్టేబుల్ తనను కొట్టాడంటూ చికెన్‌షాపు దానయ్య, దుర్గ ఫిర్యాదుతో పట్టణ ఎస్సై సూర్యనారాయణరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

ఆచూకీ అడిగితే దాడి..

భీమవరం క్రైం: వన్‌టౌన్‌లోని ఒక యువతి ఆచూకీ కోసం సమీపంలోని మరో ఇంట్లో అడిగితే వారు కొట్టారని పి.దుర్గాప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఇంటి ముందు కారు అపహరించారు

ఏలూరు క్రైం, మే 17: ఇంటి ముందు ఉంచిన కారు అపహరించారని బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. రామకృష్ణాపురం మూడో రోడ్డులో ఉంటున్న పల్లపోతు హేమసాయి ఈనెల 11న రాత్రి మారుతి స్విఫ్టుకారు (ఏపీ 05 టీసీ 5856)ను ఇంటి ముందు పార్కు చేశారు. తెల్లవారేటప్పటికి కారు కనిపించలేదు. శుక్రవారం త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

చింతమనేని, అనుచరుల అరెస్టుకు రెండు బృందాలు

ఏలూరు క్రైం, మే 17: పెదవేగి పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుడిని మాజీ ఎమ్మెల్యే చింతమనేని, అనుచరులు తీసుకుపోవడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ మేరీ ప్రశాంతి తెలిపారు. వారిని అరెస్ట్ చేయడానికి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు శుక్రవారం తెలిపారు. కొప్పులవారిగూడెం గ్రామానికి చెందిన తాళ్ళూరి రాజశేఖర్‌ను చింతమనేని ప్రభాకర్ తన అనుచరులతో వచ్చి పోలీస్ స్టేషన్ నుంచి తీసుకుపోయారంటూ పెదవేగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని ఎస్పీ వివరించారు.

కొబ్బరి ధర పతనం

● దిగుబడి లేదు.. ధర లేదు.. ● మరోవైపు తగ్గిన ఎగుమతులు

పాలకొల్లు, మే 17 : కొబ్బరి ధర పడిపోయింది. 15 రోజుల వ్యవధిలో వెయ్యి కాయలకు రూ.2వేలు ధర తగ్గింది. జిల్లాలో మే ఆరంభంలో కొబ్బరి ధర వెయ్యి కాయలు రూ.9 వేల నుంచి 10వేలు ఉండగా ప్రస్తుతం రూ. 8వేలకు పడిపోయింది. ఉభయగోదావరి జిల్లాల నుంచి కొబ్బరి ఎగుమతులు గణనీయంగా తగ్గాయి. మామిడి పండ్ల సీజన్ మొదలు కావడం, మరో వైపు మూఢం ఉండడంతో ఉత్తరాది రాష్ట్రాలలో కొబ్బరికి డిమాండ్ తగ్గింది. రైతు వారీ కొనుగోలు ధర రూ. 8వేలు ఉండగా ఎగుమతి ధరలు మందగించాయి. ఢిల్లీ క్వాలిటీ పచ్చి కొబ్బరి ధర రూ.9వేలు, కురిడి ధర రూ. 10వేలు ఉంది.

తగ్గిన దిగుబడి

సాధారణంగా ఏప్రిల్, మే, జూన్‌లో కొబ్బరి దిగుబడి అధికం. ఈ ఏడాది మూడింట రెండు వంతుల దిగుబడి తగ్గిపోయింది. దిగుబడి తగ్గినప్పుడు మార్కెట్‌లో కొబ్బరి డిమాండ్ మేరకు ధర మెరుగ్గా ఉంటుంది. ప్రస్తుతం దిగుబడి తగ్గి, ధర కూడా తగ్గడంతో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి రోజుకు 80 నుంచి 100 లారీల కొబ్బరి ఎగుమతులు జరిగేవి. ప్రస్తుతం 20 నుంచి 30 లారీలకు తగ్గింది.

మరో రెండు నెలలు ఇంతే..

సమీప కాలంలో పండగలు లేకపోవడం, మూఢం కారణంగా ముహూర్తాలు లేకపోవడంతో కొబ్బరి వినియోగం తగ్గింది. ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో వ్యాపారులు కొబ్బరిని అధికంగా నిల్వ చేశారు. పెద్ద వ్యాపారుల వద్ద 10 లక్షల కాయలు, చిన్న వర్తకుల వద్ద లక్ష పైబడి కురిడి కాయ నిల్వ చేసారు. తొలకరి అనంతరం జూలై, ఆగస్టులో ఎగుమతులు పెరుగుతాయని వ్యాపారుల అంచనా. మరో రెండు నెలలు వేచి ఉంటే కురిడి గండేరా వెయ్యి కాయల ధర రూ. 15వేలకు చేరవచ్చని భావిస్తున్నారు.

శ్రావణంలోనే శోభ

కొబ్బరి దిగుబడులు గత 5, 6నెలలుగా గణనీయంగా తగ్గిపోయాయి. శ్రావణం నాటికి కొబ్బరి దిగుబడులు మెరుగుపడడంతో పాటు ధరలు పెరుగుతాయని మార్కెట్ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రైతులు తొందరపడి



పచ్చి కొబ్బరి దింపకుండా ఉంటే మంచి ధరకు అమ్ముకునే అవకాశాలు ఉన్నాయని వారు సూచిస్తున్నారు.

నాణ్యమైన కాయలే దింపాలి



రైతులు మార్కెట్‌ను పరిశీలించి చెట్ల నుంచి కొబ్బరి కాయలు దింపాలి. ప్రస్తుత అన్ సీజన్‌లో కొబ్బరి దింపుతో ధర మరింత పతనమైంది. కొబ్బరి కాయలు చెట్టునే ఉంటే తయారైన తరువాత 2 నెలలైనా ఆగుతుంది. శ్రావణం వచ్చేంత వరకూ రైతులు బరువు కొబ్బరి దింపకుండా జాగ్రత్తలు తీసుకుంటే శ్రావణంలో మంచి ధర పొందే అవకాశం ఉంది.

మైగాపుల రాంబాబు, కొబ్బరి వ్యాపారి

రైతులకు న్యాయం చేయాలి

● ఓఎన్‌జీసీ పైపులైన్ పనుల అడ్డగింత ● వైఎస్‌పాలెం, రుస్తుంబాద రైతుల ఆందోళన



భారీగా మోహరించిన పోలీసులు



ఓఎన్‌జీసీ అధికారులతో చర్చిస్తున్న బొమ్మిడి నాయకర్

నరసాపురం రూరల్, మే 17: ఓఎన్‌జీసీ పైప్‌లైన్ పనులతో నష్టపోయే రైతులకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. వైఎస్‌పాలెంలో ఓఎన్‌జీసీ పనులను గ్రామస్తులు, రైతులు అడ్డుకున్నారు. సీతారాంపురం ఓఎన్‌జీసీ రిగ్ నుంచి నరసాపురం పట్టణం టెంపుల్ ల్యాండ్ వరకు గ్యాస్‌ను తరలించేందుకు పైప్‌లైన్ పనులు చేపట్టేందుకు ఓఎన్‌జీసీ అధికారులు శుక్రవారం ప్రయత్నించారు. వైఎస్‌పాలెం, రుస్తుంబాదా గ్రామస్థులు తమకు న్యాయం చేసిన తరువాతే పనులు చేపట్టాలని భైఠాయించారు. దాదాపు నాలుగు గంటల పాటు ఓఎస్‌జీసీ, రైతులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రెవెన్యూ, ఓఎస్‌జీసీ అధికారులు కూడా భారీగా పోలీసులను మోహరించి పనులు చేపట్టే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కొంతమంది రైతులను అదుపులోకి తీసుకుని వాహనంపై భీమవరం కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. ఇటు రైతుల ఆందోళన ఉధృతం కావడంతో పనులు నిలుపుదల చేశారు.

సీతారాంపురంలో గ్యాస్ నిక్షేపాలు

నాలుగేళ్ల క్రితం ఓఎన్‌జీసీ సీతారాంపురం రిగ్‌లో గ్యాస్ నిక్షేపాలు గుర్తించారు. పైప్‌లైన్ ద్వారా సీతారాంపురం, రుస్తుంబాదా, వైఎస్‌పాలెం మీదుగా టెంపుల్ ల్యాండ్‌కు మళ్లించే ప్రయత్నం చేశారు. వ్యవసాయ భూముల్లో పైప్‌లైన్లు వేస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన చేశారు. భూములు అమ్ముకుందామన్నా కొనేందుకు ఎవరూ రారని దశల వారీ ఆందోళన చేపట్టడంతో అప్పట్లో పనులు నిలుపుదల చేశారు. దాదాపు ఏడాదిగా పనులు నిలిచిపోయాయి. తాజాగా ఇప్పుడు ఓఎన్‌జీసీ పైప్‌లైన్లు వేసేందుకు ప్రయత్నించింది. కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేసిన తరువాతే పనులు చేపట్టాలని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళనను విరమింపజేశారు.



ఓఎన్‌జీసీ సిబ్బంది చేపట్టిన పైప్‌లైన్ పనులు

జనసేన కన్వీనర్ బొమ్మిడి నాయకర్ ఆందోళన చేస్తున్న రైతులకు అండగా నిలిచారు. రైతులు, ఓఎన్‌జీసీ అధికారులతో చర్చించారు. వారి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని విన్నవించారు. కొత్తపల్లి సుబ్బారాయుడు కలెక్టర్, డీఎస్పీ, జేసీలతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు న్యాయం చేసిన తరువాతే పనులు చేపట్టాలని కోరారు.

రైతులను అరెస్టు చేయలేదు : డీఎస్పీ

వైఎస్‌పాలెంలో ప్రభుత్వ భూముల్లో మాత్రమే ఓఎన్‌జీసీ పైప్‌లైన్ పనులు చేపడుతుందని, రైతులు ఎవరినీ అరెస్టు చేయలేదని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది, తహసీల్దార్ రైతులకు అవగాహన కల్పించారన్నారు. పనులతో సమస్య ఉంటే రైతులు జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలని సూచించామన్నారు. బస్సు ఏర్పాటుచేస్తే కలెక్టర్ దగ్గరకు వెళ్లి సమస్య చెబుతామని రైతులు కోరడంతో వారి వెంట పోలీస్ సిబ్బందిని ఇచ్చి వాహనంలో పంపించామన్నారు. ఎవరినీ నిర్బంధించడం గాని, అరెస్టు చేయడం గాని జరగలేదని డీఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐలు గోవిందరాజు, అప్పలస్వామి, ఎస్సై గురవయ్య, వైఎస్ పార్థసారధి, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, ఎ.రాంబాబు, రాజు, లోకేష్, ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.



విద్యుత్ దీప తోరణాలతో మిరుమిట్లు గొలుపుతున్న శ్రీవారి క్షేత్రం





ఆలయ ప్రాంగణంలో పూల అలంకరణ కాంతులీనుతున్న అనివేటి మండపం

శ్రీకారి క్షేత్రంలో వెలుగులు

● ద్వారకా తిరుమలలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ● నేడు వధూవరులుగా స్వామి అమ్మవార్లు

ద్వారకాతిరుమల, మే 17: బ్రహ్మోత్సవ శోభతో చిన్న వెంకన్న క్షేత్రం వెలుగులు చిమ్ముతోంది. క్రోధి నామ సంవత్సర వైశాఖ మాస దివ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. వాహన శాల నుంచి గజ, అశ్వ, సూర్యప్రభ, చంద్రప్రభ, హంస, సింహ తదితర వాహనాలను తీసుకొచ్చి వాటిని శుభ్రం చేసి ఉత్సవాలకు సిద్ధం చేశారు. ఆలయాన్ని, పరిసరాలను విద్యుద్దీప తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయం చుట్టూ విద్యుద్దీప తోరణాలను సిబ్బంది అమర్చుతున్నారు. ఆలయ పరిసరాలను పూలమాలికలు, అరటి బోదెలు, మామిడి తోరణాలతో అలంకరించారు. ఏర్పాట్లు పూర్తి చేశామని ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

శనివారం ఉదయం 9.30 గంటలకు స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరిస్తారు. ఉత్సవాలకు శ్రీకారం చుడతారు.

ఉదయం 8గంటలకు వేదపారాయణ.

రాత్రి 7 గంటలకు గజవాహనంపై శ్రీవారి తిరువీధిసేవ.

నేటి నుంచి జాతీయ స్థాయి నాటిక పోటీలు



నాటిక పోటీల బ్రోచర్లతో దాశరధి శ్రీనివాస్

భీమవరం అర్బన్, మే 17: భీమవరంలో కళారంజని 13వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులు జాతీయ స్థాయి నాటికల పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు జవ్వాది దాశరధి శ్రీనివాస్, కార్యదర్శి మెంటే పూర్ణచంద్రరావు శుక్రవారం తెలిపారు. సోమేశ్వర, జనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం నాటిక పోటీలు ప్రారంభ కానున్నాయన్నారు. పోటీలలో రాష్ట్రంలో పేరుపొందిన నాటక సంస్థల కళారులు పాల్గొంటారన్నారు. మొదటి రోజు అమరావతి ఆర్ట్స్ గుంటూరు బృందం అమృత హస్తం నాటిక, విశాఖ భద్రం ఫౌండేషన్ మట్టి పరిమళం నాటికలు ప్రదర్శించనున్నారని వివరించారు. ప్రారంభం రోజు, ఆఖరి రోజున నాటక రంగంలో విశేషంగా కృషి చేసిన ప్రముఖులను సత్కరించనున్నట్లు వారు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో నాటిక పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. పోటీలలో నాటిక ప్రదర్శనలు ప్రజలందరు తిలకించాలని కోరారు. కార్యక్రమంలో కళారంజని కార్యనిర్వాహక కార్యదర్శి మల్లు సీతారాం ప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉగాది ఆహ్వాన నాటిక పోటీలు

తాడేపల్లిగూడెం రూరల్, మే 17: తాడేపల్లిగూడెం బీవీఆర్ కళాకేంద్రంలో శనివారం నుంచి 25 వరకూ 31వ జాతీయ ఉగాది ఆహ్వాన నాటిక పోటీలు, నృత్యోత్సవాలు నిర్వహించనున్నారు. బీవీఆర్ కళాకేంద్ర వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు శుక్రవారం వివరాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు నాటక పోటీలతోపాటు నృత్యోత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రదర్శనలు విజయవంతం చేసి కళాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

కేవీఎస్‌కు ఆటా ఆహ్వానం



ఏలూరు కల్చరల్, మే 17: అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) జూన్ 7,8 తేదీల్లో అట్లాంటాలో వేడుకలు నిర్వహిస్తోంది. ఈ వేడుకలకు నగరానికి చెందిన కూచిపూడి నృత్య దర్శకులు కేవీ. సత్యనారాయణను ఆటా ఆహ్వానించింది. నృత్య కళాకారులతో గోదా కల్యాణం కూచిపూడి నృత్యరూపకాన్ని ఆటా వేడుకల్లో ప్రదర్శించనున్నట్లు సత్యనారాయణ తెలిపారు. ఆగస్టు వరకు అమెరికాలో ఆయన పర్యటించనున్నారు. ఆయన ప్రతి వేసవిలో అక్కడి విద్యార్థులకు కూచిపూడి శిక్షణ ఇస్తున్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు రైల్వే రాయితీలు ఇవ్వాలి

పాలకొల్లు, మే 17: రైల్వేలో సీనియర్ సిటిజన్స్‌కు టికెట్‌పై రాయితీ పునరుద్ధరించాలని స్థానిక సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగా నరసింహారావు కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని, రెవెన్యూ, మున్సిపల్, బ్యాంకులు, విద్యుత్ సంస్థల వద్ద సీనియర్ సిటిజన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సీనియర్ సిటిజన్స్ సమస్యలు తనకు తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తానని నరసింహారావు తెలిపారు.



క్యాడెట్లను పరిచయం చేసుకుంటున్న కల్నల్ బల్వేందర్ సింగ్

ట్రిపుల్‌ఐటీలో ఎన్‌సీసీ క్యాంప్ ప్రారంభం

నూజివీడు టౌన్, మే 17: నూజివీడు ట్రిపుల్‌ఐటీలో ఫోర్ ఆంధ్రా బెటాలియన్ (గర్ల్స్) శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా 14 పాఠశాలల ఎన్‌సీసీ క్యాడెట్లు యాన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో పాల్గొన్నారు. క్యాంప్ కమాండెంట్ కల్నల్ బల్వేందర్ సింగ్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతను పెంపొందించే దిశగా క్యాడెట్లు కృషిచేయాలన్నారు. యాన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో క్యాడెట్లకు మ్యాప్ రీడింగ్, ఆప్టికల్ ట్రైనింగ్, స్వీయ రక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. క్యాంప్ ఆఫీసర్ మేజర్ స్వాతి, క్యాంప్ అడ్జెడెంట్ కెప్టెన్ సుబ్బలక్ష్మి, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో భరత్‌రాయ్ ప్రతిభ



పతకాలతో భరత్‌రాయ్

ఆగిరిపల్లి, మే 17: ఈదుల గూడెం గ్రామానికి చెందిన 6వ తరగతి విద్యార్థి దేవరపల్లి భరత్‌రాయ్ కరాటేలో ప్రతిభ కనబరిచాడు. ఇటీవల బాపట్లలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో ప్రతిభ చాటి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈనెల 21 నుంచి 24 వరకు నేపాల్‌లో పోకరా రాష్ట్రంలో నిర్వహించనున్న అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొననున్నట్లు విద్యార్థి తండ్రి దేవరపల్లి వేణు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కోచ్ జాస్తి విద్యాధర్, గ్రామ పెద్దలు చిట్టినేని శివరామకృష్ణ, ఈలప్రోలు సుబ్బయ్య తదితరులు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

రేపటి నుంచి శ్రీవారి కల్యాణోత్సవాలు

భీమవరం టౌన్, మే 17 : ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు జువ్వలపాలెం రోడ్డులోని శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రుద్రరాజు గంగాశ్రీదేవి, చైర్మన్ మంతెన రామకుమార్ రాజు తెలిపారు. ఈనెల 19న మంతెన రామకుమార్ రాజు, అనురాధ దంపతులు, గాదిరాజు సాయికుమార్ రాజు, గాయత్రీ దంపతులచే స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట, అమ్మవారిని పెండ్లి కుమార్తె చేయుట, ఉదయం 9 గంటలకు శ్రీవారికి, అమ్మవారికి చందనాలంకరణ, 20న అష్టోత్తర (108) కలశాభిషేకం, నిత్యోపాసణ బలిహరణ, హోమాలు, 21 న 108తులసి మొక్కలతో తులసి బృందార్చన, అష్టదళ పాద పద్మారాధన, సాయంత్రం స్వామివారికి పట్టువస్త్రాలు అందజేత, 22న పద్మావతి అమ్మవారికి సామూహికంగా భక్తులచే లక్ష కుంకుమార్చన, సాయంత్రం రథోత్సవం, అమ్మవారికి పుష్పయాగోత్సవం, 23న పూర్ణాహుతి, 25న అఖండ అన్న సమారాధన నిర్వహిస్తున్నామని తెలిపారు.

వేడుకగా బలుసులమ్మ ఊరేగింపు

తాడేపల్లిగూడెం రూరల్, మే 17: పడాల గ్రామ దేవత బలుసులమ్మ జాతర మహోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ఘటాలతో పొన్నులు వేసి ఊరేగింపు నిర్వహించారు. శనివారం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది.

ఆర్టీసీ నాయకులపై సస్పెన్షన్లు ఎత్తివేయాలి

తణుకు, మే 17: ఆర్టీసీ యూనియన్ నాయకులపై విధించిన సస్పెన్షన్లు ఎత్తివేయాలని యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి.సుందరయ్య, బహుజన్ వర్కర్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిరా సాంసన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ తణుకు డిపో కార్యదర్శి సుబ్బారావుపై విధించిన అక్రమ సస్పెన్షన్లు బేషరుతుగా ఎత్తివేయాలని, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా నాయకులు ప్రకటనలు లేవన్నారు. రాజకీయ ప్రచారం, పార్టీలపై విమర్శలు చేయలేదన్నారు. కేవలం ఆర్టీసీలో ఉన్న ఇబ్బందులు మాత్రమే పేర్కొన్నారన్నారు. వీటిని పరిగణలోకి తీసుకుని సస్పెన్షన్లు రద్దుచేయాలని కోరారు.



అరిమిల్లిని అభినందిస్తున్న యాదవ సంఘ నాయకులు

కూటమితోనే అభివృద్ధి

తణుకు, మే 17: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం తణుకు యాదవ సంఘం నాయకులు అరిమిల్లిని ఆయన నివాసంలో కలసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లేక, నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారని వివరించారు. ఇప్పుడు అన్ని సమస్యలు పరిష్కరించుకునే అవకాశం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. యాదవ సంఘం నాయకులు కడియాల సూర్యనారాయణ, సత్యనారాయణ, సప్పా రాజు, ప్రకాశరావు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి ఆరాధనతో యాగం ప్రారంభం

భీమవరం టౌన్, మే 17 : డీఎన్ఆర్ కళాశాల క్రీడాప్రాంగణంలో జరుగుతున్న అతి రాత్ర మహాయాగం మూడవరోజు శుక్రవారం సకల దేవతలను ఆరాధించడం కోసం సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆహ్వానించడం అదేవిధంగా ఆరు రోజులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన జరుగుతుందని వెనువెంటనే దేవతలు ఈ ప్రాంగణంలోకి వస్తారని సంకల్పంతో యాగం ప్రారంభమైందని నిర్వాహకులు తెలిపారు. చివరగా అశ్వ పరిణయం ప్రదక్షిణం కార్యక్రమం నిర్వహించారు. ఈయాగంలో శుక్రవారంనాడు రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారా మ లక్ష్మి, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), విశ్వ హిందూ పరిషత్ నాయకులు జవ్వాది సుబ్బారావు, ఎస్ రమేష్ పా ల్గొన్నారు. యజ్ఞకర్త జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ, అధర్వణ వేదం పండితులు దూళిపాల లలిత శాస్త్రిలు ఈ అతిరాత్ర మహాయాగంలో జరగబోయే ఘట్టాలు వివరించారు.

ఏపీటీఎఫ్-1938 జిల్లా కార్యవర్గం ఎన్నిక



ప్రకాష్, రమణారావు

భీమవరం ఎడ్యుకేషన్, మే 17 : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ - 1938 పశ్చిమ గోదావరి జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు పీఎస్ఎం గరల్స్ హైస్కూల్‌లో గురువారం నాడు జరిగాయి. ఈ ఎన్నికలకు అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఎ దుయబ్రహ్మం వ్యవహరించారు. ఈ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పీవీఎస్ఎస్‌బి రమణారావు, జిల్లా అధ్యక్షులుగా బి ఓం ప్రకాష్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్‌కె బాబాజీసాహెబ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా బి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా వి శ్రీవల్లి, పి రాజేశ్వర రావు, బి ఆదినారాయణ, అదనపు కార్యదర్శిగా కె గంగరాజు, కార్యదర్శులుగా ఎఎస్‌వి సుభాషిణి, డి అంజనీదేవి, ఎన్ ఆంజనేయులు, పి గంగాకుమారి, జె సత్యనారాయణ, జి శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి నాగరాజు, ఎకడమిక్ కమిటీ కన్వీనర్‌గా డి తిరుమలేశ్వరి ఎన్నికయ్యారు.

నేడు వాసవి మాత జయంతి మహోత్సవాలు

పెనుగొండ, మే 17: వాసవీ మాత జయంతి మహోత్సవాలను శనివారం వేడుకగా నిర్వహించనున్నట్లు అఖిల భారత శ్రీ వాసవి పెనుగొండ టెంపుల్ ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ పి. ఎస్ గోవిందరాజులు తెలిపారు. ఉదయం 7 గంటలకు పతాక ఆవిష్కరణ, గోమాత పూజలు, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాతకు విశేష హోమాలు, 10.30 గంటలకు కూచిపూడి నాట్య ప్రదర్శన, శ్రీ కామాక్షి నృత్యానికేతన్, రాజమండ్రికి చెందిన సీహెచ్ మహేశ్వరి బృందం వారిచే నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు సామూహిక లక్ష మల్లెల పూజలు, ఊయల సేవ, పెనుగొండ పుర వీధులలో వెండి రథంతో రథోత్సవం నిర్వహిస్తామన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించాలి

భీమవరం అర్బన్, మే 17: జనవరి నుంచి ఆగిపోయిన ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వెంటనే అందించాలని భీమవరం నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం సీతారం కోరారు. భీమవరం కాంగ్రెసు పార్టీ కార్యాయంలో శుక్రవారం యుత్ కాంగ్రెసు నాయకులు సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్ళ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా చూడాలన్నారు. జిల్లా యుత్ అధ్యక్షుడు సోము నాగ కేశవ బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిమిత్తం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంతో కష్టపడ్డారని వారి అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు మానవతా అవార్డులు

భీమవరం అర్బన్, మే 17: మార్చి 2024 పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన భీమవరం మండల, పట్టణ పరిధిలోని 30 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 19వ తేదీ భీమవరం త్యాగరాజ భవనంలో మానవతా ప్రతిభా అవార్డులు అందజేస్తున్నామని ఆ సంస్థ డైరెక్టరు ఇందుకూరి ప్రసాదరాజు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

శశి ఇంజనీరింగ్ కళాశాలకు అదనపు సీట్లు

తాడేపల్లిగూడెం రూరల్, మే 17: తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఏఐసీటీఈ న్యూఢిల్లీ వారు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో 180 సీట్లకు అదనంగా మరో 60 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ మిషన్ లెర్నింగ్ విభాగంలో ప్రస్తుతం ఉన్న 120 సీట్లకు అదనంగా 60 సీట్లు మంజూరు చేశారని కళాశాల ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. రాబోయే కాలంలో ఈ కోర్సులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ పేర్కొన్నారు.





నీట మునిగిన పాలకొల్లు ఆర్టీసీ బస్టాండ్.. ఆచంటలో చిరుజల్లులు

నడి వేసవిలో కూల్‌కూల్

పలు ప్రాంతాల్లో వర్షాలు.. జల్లులు.. రైతులకు మాత్రం తప్పని పాట్లు





నరసాపురంలో కనువిందు చేసిన ఇంద్ర ధనుస్సు.. పాలకొల్లులో నీట మునిగిన ఓపెన్ ఎయిర్ థియేటర్ రోడ్డు

ఆకివీడు, మే 17: వాతావరణం మార్పుతో కురుస్తున్న వర్షానికి చల్ల బడింది. నిన్నటి వరకు ఎండ, వేడితో ప్రజలు అల్లాడారు. ఎండకు జనం బయటకు రావాలంటే భయాందోళన చెందేవారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. చిన్నపాటి వర్షానికే రహదారులపై నీరు నిల్వ ఉండడంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ముందస్తు చర్యగా డ్రెయిన్లు ప్రక్షాళన చేయకపోతే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఆచంట: వాతావరణం రెండు రోజులుగా మబ్బులు, మేఘాలతో ఉన్న కారణంగా వాతావరణం చల్లబడింది. మండలంలో దాళ్వా మాసూళ్ళు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. అనేక చోట్ల మాసూళ్ళు చేసిన ధాన్యం రోడ్లపై ఉండటంతో మారిన వాతావరణం దృష్ట్యా రైతులు ధాన్యాన్ని మిల్లుల వద్దకు పంపే ప్రయత్నాలు హడావుడిగా చేస్తున్నారు. వాతావరణం మరోరెండు రోజులు పాటు పొడిగా ఉంటే ఈ ప్రాంత రైతులు పూర్తి స్థాయిలో దాళ్వా నుంచి గట్టెక్కేఅవకాశం ఉంది.

ఉండి: రెండురోజులుగా అడపాదడపా కురుస్తున్న ఆకస్మిక వర్షాలతో వాతావరణం చల్లబడింది. వేసవి తాపం నుంచి ప్రజలు సేదతీరుతున్నారు. గ్రామాలలో ఆర్‌అండ్‌బి రహదారుల గుంటలలో వర్షపు నీరు చేరి అధ్వానంగా మారాయి. ఈరహదారులను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తీరంలో హరివిల్లు

నరసాపురం, మే 17: తీర ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం ఆకాశంలో ఇంద్ర ధనస్సు కనువిందు చేసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వాన కురుస్తునే ఉంది. చీకటిపడే సమయంలో హరివిల్లు కనిపించడంతో చాలా మంది యువత తమ సెల్‌ఫోన్లలో అద్భుత దృశ్యాన్ని బంధించారు.

పాలకొల్లులో భారీ వర్షం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ భారీ వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బస్టాండ్‌లో మోకాలు లోతునీరు నిలిచిపోయింది. బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీటికి డ్రెయినేజీలు పొంగిపోయి రోడ్లపైకి వర్షపు నీరు చేరుకోవడంతో పలు రోడ్లలో వర్షపు నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లింది. శంభుని పేట, రాజీవ్ నగర్‌కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ, సాయిబాబా గుడి వెనుక కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, క్రిస్టియన్ పేట, కోడిగట్టు తదితర ప్రాంతాల్లో నీరు నిలిచింది.





భీమవరంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డా.మహేశ్వరరావు... ఆకివీడులో వైద్య సిబ్బంది ర్యాలీ

హైబీపీ.. సైలెంట్ కిల్లర్



పాలకొల్లులో రక్తపోటుపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

భీమవరం రూరల్, మే 17 : హైబీపీ అనేది సైలెంట్ కిల్లర్ లాంటిదని, తగిన జాగ్రత్తలు తీసుకొనకపోతే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రధానంగా ఉప్పు వల్లే ముప్పు ఏర్పడుతుందని జిల్లా వైద్యశాఖాధికారి డా.మహేశ్వరరావు అన్నారు. భీమవరం మండలం గొల్లవానితిప్ప పీహెచ్‌సీలో శుక్రవారం నాడు ప్రపంచ హైపర్ టెన్షన్‌డే కార్యక్రమం జరిగింది. పీహెచ్‌సీలో 30 సంవత్సరాలు దాటిన వారికి బీపీ గురించి అవగాహన కల్పించారు. సిబ్బంది చేత ప్రపంచ హైపర్ టెన్షన్‌డే ప్రతిజ్ఞ చేయించారు. బీపీ చెక్ చేయించుకోండి.. ఆరోగ్యంగా జీవించండి.. అని నినదించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ధనలక్ష్మీ, డాక్టర్ హసిత, ఎంపీహెచ్‌ఈవో కె అప్పారావు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

బీపీ పరీక్షలు చేయించుకోవాలి

తణుకు, మే 17: 35 ఏళ్ల దాటిన ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా రక్తపోటు (బీపీ) పరీక్షలు చేయించుకోవాలని వేల్పూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డా. కిషోర్ అన్నారు. శుక్రవారం వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా పీహెచ్‌సీలో రక్తపోటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. రక్తపోటు పరీక్షల ఫలితాలను బట్టి వైద్యుల సూచనలు మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూ, జీవన విధానంలో మార్పులు, వ్యాయామం చేస్తూ, ఉప్పు, కారం తక్కువగా తీసుకోవాలన్నారు. డా. సాయి భవాని, పర్యవేక్షక అధికారులు శ్రీరామూర్తి, ఉదయలక్ష్మి పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: అరట్లకట్టగ్రామంలో లంకలకొడేరు పీహెచ్‌సీ డాక్టర్ ఎ.ప్రతాప్ కుమార్, డాక్టర్ నవ్య జీవన్‌ల ఆధ్వర్యంలో రక్త పోటు (బీపీ), గుండెకు సంబంధించిన పలు జాగ్రత్తలు తెలిపారు. 30 ఏళ్ళు దాటిన వారికి బీపీ పరీక్షలు నిర్వహించారు. ఆహారంలో ఉప్పు తగ్గించడం, వ్యాయామం, నడక వంటి జాగ్రత్తలను వివరించారు. అలాగే మసాలాలు తగ్గించాలని ఆల్కహాలు సేవించడం, ధూమ పానం వల్ల కూడా రక్తపోటు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ వి.ఎలిజిబెత్, పివి స్వామి, అమలేశ్వరరావు, ఉదయ్ చందర్, డి కమల పాల్గొన్నారు.

రక్తపోటుపై అవగాహనా ర్యాలీ

ఆకివీడు, మే 17: సరైన సమయంలో చికిత్స తీసుకోకపోవడంతో రక్తపోటు అదుపులోకి రాకుండా పోతుందని పీహెచ్‌సీ వైద్యాధికారి బి.రాజేష్ అన్నారు. ప్రపంచ రక్తపోటు దినం సందర్భంగా శుక్రవారం పెదకాపంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. దూమపానం, మద్యపానం చేయకూడదని, ఉప్పు కావాల్సిన మోతాదు కంటే ఎక్కువగా తీసుకోవడంతో అనారోగ్యం బారిన పడతారన్నారు. ప్రతీరోజూ వ్యాయామం తప్పనిసరన్నారు. పరీక్షలు చేయించుకొని సమయానికి మందులు తీసుకోకపోతే తీవ్ర సమస్యలు తలెత్తుతాయన్నారు.

సపోటా పండ్లతో అలంకారం



భీమవరం టౌన్, మే 17: మెంటేవారి తోటలోని బాలాత్రిపుర సుందరీ అమ్మవారికి సపోటా పండ్లతో అలంకారం చేశారు. శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారికి ఆలయ అర్చకుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పెరవలి సుబ్బారావు, అనంతలక్ష్మి దాతల సహకారంతో సపోటాలతో అలంకారం చేశారు.

రేపు ట్రస్టు ఆసుపత్రికి ప్రత్యేక వైద్యులు

పెంటపాడు, మే 17: అలంపురం ట్రస్టు ఆసుపత్రికి ఈ నెల 19న ప్రత్యేక వైద్య నిపుణులు వస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు తెలిపారు. విజయవాడ నుంచి ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ తీగల రమేష్ తల, మెదడు, నరాలు తదితర వాటికి ఉచితంగా పరీక్షలు జరుపుతారన్నారు. అలాగే ప్రముఖ మధుమేహ వైద్య నిపుణుడు డాక్టర్ రాజశేఖర్ షుగరు, పాదాలలో తిమ్మిర్లు, మంటలు, స్పర్శ తగ్గడం, మానని పుండు, గాంగ్రిన్, కుళ్ళిపోవడం తదితర సమస్యలకు ఉచితంగా వైద్యం చేస్తారని అవసరమైన వారికి ఆసుపత్రిలోనే ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న రఘురామ



ఉండి, మే 17: తిరుపతి వేంకటేశ్వరస్వామిని ఉండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణరాజు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు.

చంద్రబాబును కలిసిన రఘురామ

ఉండి, మే 17: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ఉండి టీడీపీ కూటమి అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణరాజు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని చంద్రబాబునాయుడు నివాసానికి రఘురామకృష్ణరాజు వెళ్లారు. ఇరువురు కొంతసేపు రాజకీయ అంశాలు చర్చించుకున్నట్లు సమాచారం.

సర్పంచ్ ధనరాజుకు పితృ వియోగం



తాడేపల్లిగూడెం రూరల్, మే 17: నవాబుపాలెం సర్పంచ్ మద్దుకూరి ధనరాజు తండ్రి సత్యనారాయణ (68) ప్రమాదవశాత్తు మృతి చెందారు. గురువారం రాత్రి శివాలయం సమీపంలోని చెరువు వద్ద కాలుజారి పడటంతో చెరువులో మునిగి మృతి చెందారు. ఆయన మృతికి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వలవల బాబ్జి, మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ సంతాపం తెలిపారు

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



తాడేపల్లిగూడెం రూరల్, మే 17: మాధవరంలో ఉపాధి పని చేసి ఇంటికి వెళ్తూ ఉపాధి కూలీ రొట్టె వీర్రాజు (63) శుక్రవారం గుండె పోటుతో మృతి చెందాడు. శుక్రవారం పని ముగించుకుని సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో కుప్పకూలాడు. వెంటనే అతనిని స్థానిక ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు ప్రాథమిక చికిత్స అందించేందుకు తరలించే సరికే మృతి చెందినట్టు గుర్తించారు.

డ్రెయిన్‌లలో పూడిక తీయండి: కమిషనర్



భీమవరం టౌన్,మే 17 : రానున్న వర్షాకాలం లోపు పట్టణంలోని ప్రధాన డ్రెయిన్లను పూడిక తీయించడానికి ప్రణాళికను సిద్ధం చెయ్యాలని సిబ్బందికి మునిసిపల్ కమిషనర్ ఎం.శ్యామల ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారంనాడు పారిశుధ్యశాఖ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రధాన డ్రెయినేజీలను పూడిక తీయడానికి కాంట్రాక్టులు పిలవాలని, ప్రధాన డ్రెయిన్‌లను కలుపుతూ ఉండే మధ్యస్థ డ్రెయిన్‌లను పూడిక తీయడానికి పురపాలక సంఘం లో అందుబాటులో ఉన్న యంత్రాలను ఉపయోగించాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులపై ఆమె ఆరా తీశారు. ఎక్కడ కూడా పట్టణంలో చెత్త కుప్పలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

ఆచంట నియోజకవర్గంలో

82.76 శాతం పోలింగ్

ఆచంట, మే 17: సార్వత్రిక ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా ఈ సారి ఓటర్లు ఓటు వేయడానికి పోటెత్తారు. ఆచంట నియోజకవర్గంలో 82.76 శాతం పోలింగ్ నమోదు కాగా , కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏకంగా 90 శాతం పైగానే పోలింగ్ నమోదు అయ్యిందంటే ఓటర్లు ఎటువంటి ఉత్సాహం చూపారో అర్థమవుతుంది. పెనుగొండ మండ లం రామన్నపాలెంలో పీఎస్ నెం. 24లో 1033 మంది ఓటర్లుకు గాను 970 ఓట్లు పోలవగా ఇక్కడ ఏకంగా 93.90 శాతం నమోదు అయ్యింది. అలాగే ఇక్కడే మరొక పీఎస్ నెం. 25లో యర్రంశెట్టివారిపాలెంలో 1027 ఓటర్లుకు గాను 926 మంది తమ ఓటు హక్కును సద్వినియోగించుకోవడంతో 90.17 శాతం నమోదు అయ్యింది. ఇదే మండలంలో పీఎస్‌నెం. 66లో కొఠాలపర్రుకు సంబంధించి 951 మంది ఓటర్లుకు గాను 857 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇక్కడ 90.12 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. పీఎస్ నెం. 68లో మునమర్రులో 832 ఓటర్లకు గాను 749 మంది తమ ఓటును సద్వినియోగించుకోగా ఇక్కడ 90.02 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక అత్యల్పంగా ఆచంటలో పీఎస్‌నెం. 98కి సంబంధించి 1082 ఓటర్లకు గాను 787 మంది సద్వినియోగించుకోగా 72.55 శాతం మాత్రమే పోలింగ్‌నమోదు అయ్యింది. అలాగే పెనుమంట్ర మండలం పీఎస్ నెం. 110కి సంబంధించి మార్టేరులో 839 మంది ఓటర్లకు గాను 618 మంది ఓటు వేయగా ఇక్కడ 73.66 శాతం పోలింగ్ నమోదైంది.

పెనుమంట్ర మండలం

పెనుమంట్ర మండలంలో 48,833 ఓట్లకు గాను 40, 543 ఓట్లు పోలవగా ఒక ట్రాన్స్ జెండర్ వోటు పోలైంది. ఇక్కడ 83.02 శాతం నమోదు అయ్యింది.

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
1.	సోమరాజు ఇల్లిందలపర్రు	1060	900	84.91
2.	సోమరాజు ఇల్లిందలపర్రు	936	813	86.86
3.	మల్లిపూడి	755	602	79.74
4.	మల్లిపూడి	647	550	85.,01
5.	మల్లిపూడి	817	678	82.99
6.	అర్జునుడుపాలెం	350	261	74.57
29.	జుత్తిగ	1099	929	84.53
30.	జుత్తిగ	1057	900	85.15
31.	నత్తారామేశ్వరం	1051	852	81.07
32.	నత్తారామేశ్వరం	1156	961	83.13
33	మాముడూరు	1149	990	86.16
34.	మాముడూరు	850	763	89.76
35.	మాముడూరు	103	897	89.43
36.	మాముడూరు	625	535	55.60
37.	పెనుమంట్ర	1098	944	85.97
38	పెనుమంట్ర	732	579	79.10
39	పెనుమంట్ర	1124	929	82.65
40	పెనుమంట్ర	1106	838	75.77
41	పెనుమంట్ర	1055	853	80.85
42.	బ్రాహ్మణచెరువు	1014	809	79.78
43.	బ్రాహ్మణచెరువు	991	550	79.59
44.	బ్రాహ్మణచెరువు	654	532	81.35
45.	వెలగలవారిపాలెం	975	821	84.21
46.	వెలగలవారిపాలెం	825	694	84.12
47.	కొయ్యేటిపాడు	1151	957	83.15
106	మార్టేరు	1080	869	80.46
107	మార్టేరు	1153	893	77.45
108	మార్టేరు	1234	989	80.15
109	మార్టేరు	622	500	80.39
110	మార్టేరు	839	618	73.66
111	మార్టేరు	856	693	80.96
112	నెగ్గిపూడి	761	633	83.18
113	నెగ్గిపూడి	698	563	80.66
114	నెగ్గిపూడి	1077	876	81.34
115	వనంపల్లి	812	659	87.16
116	వనంపల్లి	512	445	87.08
117	వెలగలేరు	964	771	79.98
118	వెలగలేరు.	822	726	88.32
119	ఆలమూరు	1068	878	82.21
120	ఆలమూరు	1068	888	83.15
121	ఆలమూరు	887	754	85.01
122	భట్లమగుటూరు	1194	983	82.93
123	పొలమూరు	949	813	85.67
124	పొలమూరు	916	777	84.83
125	పొలమూరు	911	730	80.13
126	పొలమూరు	964	826	88.65
127	పొలమూరు	1375	1200	87.27
128	నెలమూరు	079	869	88.67
129	నెలమూరు	927	766	82.63
130	ఓడూరు	963	815	84.63
131	ఓడూరు	794	656	82.32
140	సత్యవరం	767	652	85.01
141	సత్యవరం	662	564	85.20

పెనుగొండ మండలం

పెనుగొండ మండలంలో 56815 ఓట్లకు గాను 46, 973 ఓట్లు పోలవగా ఒక ట్రాన్స్ జెండర్ వోటు పోలైంది. ఇక్కడ 82.68 శాతం నమోదైంది.

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
7.	వడలి	1281	1021	79.70
8.	వడలి	1064	908	85.34
9.	వడలి	1267	1098	86.66
10.	వడలి	1102	969	87.93
11.	సిద్ధాంతం	882	784	79.84
12	.సిద్ధాంతం	1274	1019	79.98
13	.సిద్ధాంతం	1143	922	80.66
14.	.సిద్ధాంతం	1189	1058	88.98
15.	.సిద్ధాంతం	938	768	81.88
16.	.సిద్ధాంతం	799	670	83.85
17.	.సిద్ధాంతం	1240	1058	85.32
18.	ఘటాలదిబ్బ	1041	881	84.63
19.	దొంగరావిపాలెం	838	706	84.25
20	దొంగరావిపాలెం	656	532	81.10
21.	దొంగరావిపాలెం	632	545	82.23
22.	ఇలపర్రు	1305	1060	81.23
23.	ఇలపర్రు	1078	854	79.22
24.	రామన్నపాలెం	1033	970	93.90
25.	యర్రంశెట్టివారిపాలెం	1027	926	90.17
26.	యర్రంశెట్టివారిపాలెం	638	548	85.89
27.	వెంకట్రామపురం	1136	925	81.43
28.	చిన్నంవారిపాలెం	708	581	82.06
48.	పెనుగొండ	1089	880	80.81
49	చెరుకువాడ	833	668	80.19
50	చెరుకువాడ	1145	887	77.47
51.	చెరుకువాడ	827	697	84.28
52.	బాపూజీపురం	1184	987	83.36
53.	పెనుగొండ	873	722	83270
54.	పెనుగొండ	905	715	79.01
55.	పెనుగొండ	1062	830	78.15
56.	పెనుగొండ	1028	820	79.77
57	పెనుగొండ	1293	1061	82.06
58.	పెనుగొండ	984	802	81.50
59.	పెనుగొండ	1186	965	81.37
60	రాజుగూడెం	1143	986	86.26
61.	పెనుగొండ	1344	1039	77.31
62	పెనుగొండ	1147	952	83.00
63	పెనుగొండ	585	493	84.27
64	పెనుగొండ	1338	1021	7631
65.	జిలం చెరువు	432	387	89.58
66.	కొఠాలపర్రు	951	857	90.12
67	.కొఠాలపర్రు	631	547	86.69
68	మునమర్రు	832	749	90.02
69	తామరాడ	1176	979	83.25
70.	సోమరాజుచెరువు	668	554	82.93
71	దేవ	1085	900	82.95
72	దేవ	629	502	79,81
73.	దేవ	661	531	80.33
74	ములపర్రు	649	503	77.50
75.	ములపర్రు	1174	901	76.75
76	ములపర్రు	1190	932	7.32
77	ములపర్రు	928	797	87.88
78	నడిపూడి	1072	845	78.85
79	నడిపూడి	844	697	82.58
80	నడిపూడి	988	793	80.26
81	చినమల్లం	1219	1021	8376
82.	చినమల్లం	1349	1148	85.10

ఆచంట మండలం

ఆచంట మండలంలో 48,462 ఓట్లకు గాను 40,077 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 82.70 శాతం నమోదు అయ్యింది.

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
83	పెదమల్లం	811	716	88.29
84.	పెదమల్లం	705	577	81.84
85	అనగారలంక	995	788	79.20
86	కొడమంచిలి	1020	876	85.88
87	కొడమంచిలి	032	887	85.95
88.	కొడమంచిలి	1263	994	78.70
89	కొడమంచిలి	878	707	80.52
90	కొడమంచిలి	806	711	88.21
91	ఆచంట	1126	901	80.02
92	ఆచంట	1140	933	81.84
93.	ఆచంట	1291	1080	83.66
94	ఆచంట	707	529	74.82
95.	ఆచంట	722	590	81.72
96	ఆచంట	1179	1004	85.16
97.	ఆచంట	1083	865	79.85
98	ఆచంట	1082	785	75.52
99	ఆచంట	1021	875	75.70
100	కాపులపాలెం	1109	943	85.03
101	మానెంవారిపాలెం	1122	913	81.32
102	ఆచంట పోర	664	538	81.02
103	ఆచంట	1200	930	75.50
104	ఆచంట సత్రం	1048	868	82.82
105	శేషమ్మచెరువు	1224	1041	85.05
161	ఎ. వేమవరం	1149	1002	81.21
162	ఎ. వేమవరం	1087	861	79.21
163	ఎ. వేమవరం	781	650	83.23
164	ఎ. వేమవరం	1094	863	78.88
165	ఎ. వేమవరం	830	735	8855
166	ఎ. వేమవరం	1149	959	83.46
167	పెనుమంచిలి	986	879	89.15
168	పెనుమంచిలి	1053	853	79.11
169	పెనుమంచిలి	1094	869	79.43
170	కోడేరు	711	663	89.03
171	కోడేరు	735	619	84.22
172	కందరవల్లి	897	775	86.40
173	కరుగోరుమిల్లి	891	757	84.96
174	కరుగోరుమిల్లి	724	579	79.97
175	కరుగోరుమిల్లి	1094	880	80.44
176	వల్లూరు	1227	1041	84.84
177	వల్లూరు	1175	910	77.45
178	వల్లూరు	819	668	81.56
179	వల్లూరు	1056	870	82.39
180	వల్లూరు	818	706	86.31
181	వల్లూరు తోట	956	785	82.11
182	వల్లూరుతోట	1010	831	82.28
183	భీమలాపురం	663	521	78.58
184	భీమలాపురం	638	526	82.45
185	అయోధ్యలంక	697	620	88.95
186	మర్రిమూల	968	848	87.60
187	పుచ్చల్లంక	932	806	86.48

పోడూరు మండలం

పోడూరు మండలంలో 25,907 ఓట్లకు గాను 21, 452 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 82.80 శాతం నమోదైంది.

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
132	కవిటం	1193	954	79.97
133	కవిటం	766	610	79.63
134	కవిటం	1098	920	83..79
135	కవిటం	1167	970	83.12
136	కవిటం	1227	970	79.05
137	నల్లా వెంకయ్య చెరువు	609	512	84.07
138	జగన్నాధపురం	862	695	80.63
139	జగన్నాధపురం	886	735	82.96
142	పండితవిల్లూరు	994	603	86.29
143	పండితవిల్లూరు	831	730	87.85
144	పండితవిల్లూరు	1241	1036	83.48
145	తూర్పుపాలెం	747	599	80.19
146	తూర్పుపాలెం	894	754	84.34
147	పి. పోలవరం	1178	977	82.94
148	పోడూరు	719	107	84.42
149	పోడూరు	1065	845	79.34
150	పోడూరు	840	697	82.97
151	పోడూరు	1170	1008	86.15
152	పోడూరు	1173	966	82.35
153	పోడూరు	1272	1124	8836
154	పోడూరు	1116	869	77.87
155	మినిమించిలిపాడు	617	492	79.90
156	గుమ్ములూరు	834	696	83.45
157	గుమ్ములూరు	1117	930	83.26
158	గుమ్ములూరు	1018	814	79.96
159	కొత్తపేట	668	552	82.63
160	పైడావ	905	729	80.55

నరసాపురంలో కరెంట్ కోతలు

నరసాపురం టౌన్, మే 17: పట్టణంలో శుక్రవారం పలుమార్లు కరెంట్ పోతుండటంతో చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి వాన కురిసినప్పటికీ ఉక్కపోత మాత్రం పోలేదు. దీనికి తోడు కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడంతో మరింత అంతరాయం ఏర్పడింది. అనేక చోట్ల చెట్లు పడిపోవడంతో వాటిని ట్రాన్స్‌కో సిబ్బంది తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు.